

సర్వేశ్వర శతకము

[ప్రకృతిమూలమున భగవంతుని గొనియాడు శతకము]

గ్రంథకర్త:

"భారతగర్భ రామాయణము" ను వ్రాసిన

కవితాకోవిద

వావిపాటి లక్ష్మీనారాయణ

రాజ్యరమా ముద్రాక్షరశాల,

నరసరావుపేట.

1000 ప్రతులు

1985

[ఉచితము



(శ్రీ)రాములు

సర్వేశ్వర శతకము



రమ్యానుపమానధీర, వరసచ్చిత్సార, స్వాత్మస్వవి
స్తారా, జ్ఞానివిరాగి యోగిజనహృత్సంచార సర్వంసహా
ధారా, సజ్జనచిత్తచోర, యధికోదారా, గభీరా, నిరా
కారా కిల్బిషదూర, కైగొనుసమస్తారంబు సర్వేశ్వరా॥ 1

—♦భగవచ్ఛక్తి♦—

శా॥ చీమం జూచినయంతఁ దోఁచెను భవత్సృష్టిప్రభావం బహా
యేమీ, యబ్బుర మింత చిన్నక్రిమి కెట్లోతి నిర్మించినా
వో ముక్కుం గనులుం బదంబుల శిరంబున్ నాడులున్ శ్రోత్రముల్
రోమంబుల్ పలురోగముల్ రుధిరమున్ లోకేశ సర్వేశ్వరా॥ 2

మ॥ ఒకసిన్ రూపమునందుఁ బోలి యొరుఁ వేఁకొక్కండు గానంగరా
డొకఁడా; యాకృతిమార్పు నెంతయును నుండున్, వింతగా నొక్కపో
లిక సత్త్వంబుచరిత్రమద్వయము గాలింపన్ గనన్ రాదుగా
సకలాధీశ్వర యేమి నీమహిత దక్షత్వంబు సర్వేశ్వరా॥ 3

మ॥ ఒకతల్లి గల రెండులో మనుజు లొక్కొక్కండు వేర్వేరుగా
రిక లాశోహాలుగల్గుఁ బల్గెగమియుర్వింబెక్కులక్షల్ మను
ష్యకదంబంబున వేషభాషలు పనుల్ జాత్యాదిభేదంబు లె
న్నఁ కదా యిందఱిభార మెల్ల వహియింతో దేవ సర్వేశ్వరా॥ 4

శా॥ ఈవంభోధితరంగ మాపఁగల వీవేకాలమున్ వెక్కసున్
రావింపన్ మగవాని భామినిగ మార్పం జాలుదీవే పున
ర్జీవింగా మృతుఁ జేయనోపుదువు సచ్చిత్సార నీముందటన్
భావింపన్ నరుఁ డెంతవాఁడు సకలాంతర్వర్తి సర్వేశ్వరా॥ 5

శా॥ ఈక్షోణీరుహ సంఖ్యఁ జెప్పఁదరమే యీరాలుచున్నట్టి జీ
ర్ణాక్షీణోరుదళంబు లందు శిథిలంబౌ పర్ణమున్ దీనినే
శిక్షన్ రెమ్మల నీనలన్ వలవలం జేయంగ నా నేర నీ
దక్షత్వంబు నెఱుంగ నాతరమె యాత్మారామ సర్వేశ్వరా॥ 6

— వృక్షములు —

శా॥ భూజౌఘం బచరంబు గాన తమ పెంపున్ వ్యాప్తినిచ్ఛించియున్
బీజంబుల్ తమక్రింద నున్న భువియందే రాల్పు నచ్చోటునం
దేజన్మించినఁ దిండిలేకవి మృతిం జెందుంగదా వానినిన్
మార్జారీతుల దూరభూములకుఁ గొంపోవుంగా సర్వేశ్వరా॥ 7

శా॥ తిక్తంబౌ కద వేప పండ్లవి మహాదేవా విహంగాళికిన్
భుక్తిం జేసితిగాదె యచ్చటచటన్ వ్యోమంబునం బోవుచున్
రక్తిన్ రెట్టలువైవ విత్తులు పడుం దద్భూరుహవ్యాప్తికీ
యుక్తం బల్పితి నీపనుల్ తెలియువారున్నారె సర్వేశ్వరా॥ 8

శా॥ దారింబోయెడునట్టి మానవుని పాదంబందునం గ్రుచ్చుకోన్
బాటన్ వేయునుగాదె దూరముగ నాపల్లేరుగాయన్ మహా
దారా యచ్చట నంకురించు నదియుం దద్భూమిజవ్యాప్తి నీ
వీరీతిన్ ఘటియించి నావపుర యేమీ ప్రాజ్ఞ సర్వేశ్వరా॥ 9

మ॥ పగులుం గ్రిక్కున బెండకాయలఁ లలిన్ ఘట్టించు నాకస్మికం
బుగతిన్ విత్తులు దూరభూమిఁ బడుఁ దద్భూమిం జనించుం గదా!
మొగురున్ జిల్లెడు దూదివిత్తనము లెంతే తేలికై యబ్బురం
బగు దద్వృద్ధికి నీవుచేయు ఘనచర్యల్ దేవ సర్వేశ్వరా॥ 10

మ॥ ధరణీజావళి మానవాళివలె నిద్రాబాధలం గల్గు బె
న్వేళా నీఘన సృష్టి కొండొక మహా పృధ్వీజ మస్త్రావనీ
ధరమున్ సూర్యుఁడు సేర భూమిఁబడి నిద్రం జెందుఁ బ్రాగాశభా
స్కరుఁడుం దోఁపగ లేచి నిల్వబడు నాశ్చర్యంబు సర్వేశ్వరా॥ 11

మ॥ తరువుల్ కొన్నిటియందు స్త్రీపురుషభేదంబుండెడిం గొన్నిటన్
బురుషక్షోణిజపుష్పసంస్థిత రసంబుం దేటి గోరలం బ్రసూ
నరజంబంటఁగ దదాళి స్త్రీవిటపిసూనస్థామృతం బానున
త్తఱి యప్పుష్పాడి రాలు, నంతనగు సంతానంబు సర్వేశ్వరా॥ 12

మ॥ మఱియుం జిత్రము కొన్ని వృక్షములు మాంసంబుందినున్ వేళ్లచే
ధరలోఁ దట్టగు పుర్వులంగొను, విచిత్రంబౌను వేఱొక్క ధా
త్రిరుహంబాత్మదళంబు లందు జిగురై తీపైన ద్రవ్యంబుతోఁ
బరఁగున్ వ్రాలిన మక్షికాళిరసమున్ భక్షించు సర్వేశ్వరా॥ 13

—♦ పురువులు ♦—

మ॥ భువి నీరంధ్రకయున్నఁ బెద్దచెదపుర్వుల్ పూనుచున్ నీటికై
యవనిం ద్రవ్వను బెక్కువందలడుగుల్; హా తత్క్రిముల్ మాడువే
సవిశైనం దడి మన్నుఁ దెచ్చు, నఖిలేశా యంత సూక్ష్మాళి కెం
తవిచిత్రాధికశక్తి నిచ్చితివి చిత్రంబౌను సర్వేశ్వరా॥ 14

మ॥ వనమందున్ ప్లవగంబు, నీట ఝుష మభ్రంబందునన్ ఖేచరం
బును, రొంపిం గ్రిములుండు నయ్యవి సుఖంబున్ గష్టమందేకనున్
జనియించున్ మను గిట్టు గోనుయములోనన్ బుర్వులాశన్ సుఖే
చ్ఛను బాధన్ రుజఁగల్గు సృష్టి యమితాశ్చర్యంబు సర్వేశ్వరా॥ 15

మ॥ కలమేసంతట నిండి రోమములు గల్గన్ భూచరంబైన గొం
గళిపుర్వాత్మతనూరుహంబులు విడన్ జన్మాంతరం బొందకే
తళుకొప్పెక్కలతో ఖగంబయిన సీతాకోకచిల్కను; స
ర్వలసత్కారణ నీదుశక్తి కిది తార్కాణంబు సర్వేశ్వరా॥ 16

మ॥ తమిఁలోఁ బాంథగణోపకారమునకై ధర్మాత్ముఁ డొక్కండు దీ
పముఁ బెట్టంగను గాంతినిం గని మనోభ్రాంతిం గ్రిముల్ చేరుఁ ద
ల్పమయంబందున బల్లి యాపురువులన్ సాహారముంజేయుఁ బు
ణ్యముసేయంగను బోవఁ బాపమెదురౌ నవ్యక్త సర్వేశ్వరా॥ 17

మ॥ వనటం జీమల చేతఁ బట్టువడి స్వప్రాణార్థమై తన్నుకొం
చును గొంపోఁబడు నట్టి పుర్వుఁ గని మెచ్చోనుండియో కాని మిం
చిన కొండొక్క పదాయుధం బరుగుదెంచెం జీమలన్ ముక్కుచే
తను దోలెం గ్రిమి మ్రింగె డీఁగల తత్వంబేమి సర్వేశ్వరా॥ 18

శా॥ కానన్ సూక్ష్మపు పుర్వు నీగతిను నీగఁబట్టు సాలీడు సా
లీనిన్ నాశముసేయు బల్లియను బల్లిని మ్రింగెడిం దొండ త
త్ప్రాణంబుం గ్రహియించుచుం బన్నగము గృధ్రంబాయహిన్ వ్రచ్చు దు
ర్ధీనంబౌగతిఁ జేసి యీయహితవృత్తిన్ మాన్పు సర్వేశ్వరా॥ 19

—♦ అహింస ♦—

మ॥ నరుడే క్రూరుఁడు సర్వజంతుతతిలోనన్ మానవుండన్న నీ
ధరణిం గల్గిన సర్వముం గొనును స్వార్థంబూని హింసించి ము
ష్కరుఁడై వానికి స్వోపయోగముననే కట్టుంగదా విల్వ ని
ష్కరుణుండీతఁడు వీనివల్ల నుపయోగంబేమి సర్వేశ్వరా॥ 20

మ॥ తనకున్ లోఁచ్చయినట్టి కారణము చేతన్ మేకలం గుక్కుటా
ళినిఁ బోట్ట్ళను గ్రామదేవతకుఁ జెల్లించున్ నిజాతీతమౌ
ఘనసింహంబును నీయ మొక్కుఁ గొనఁడా తాత్స్వార్థంబు ఘాతోత్కరం
బును హింసించుట దైవమోర్చునను బాపౌఘోహ సర్వేశ్వరా॥ 21

మ॥ అవిగా కేదియొ మేలు కర్మగతిచే నైనన్ నరుండన్న సా
ధువులా మేకల నీకుఁ గానుకలనుచుం ద్రుంచుం; దలంపం బరా
యువులం గొందువె? వానినట్టుల లయంబొందింప సర్వాత్మకుం
డవు కానన్ నిను హింసచేయుటగు నంతర్వర్తి సర్వేశ్వరా॥ 22

శా॥ పూర్వంబందు మఖంబు లందుఁ బశువుం బోకార్చుటల్ సత్యమా
పూర్వుల్ దానిని వేఁడిమించగలయేపుం గల్గి యుండి రిప్పుడీ
యుర్విం దాదృశ శక్తులేరి? యదియట్లుండంగ నిమ్మేరు దు
ష్కార్యంబౌ పశుహింస సేయుటధికాఘంబౌను సర్వేశ్వరా॥ 23

శా॥ రాగాశాముఖ దుర్గుణంబులను జాలిన్ వీడు సత్త్యాగమే
యోగోద్దేశము కానిమోహమున రంభాద్యాక్షిసంభోగముం
దాఁ గాంక్షించును నోరులేని పశువున్ జంపన్ సురాద్యాక్షిసం
భోగంబో పశుమర్దనాత్తనరకంబో తెల్పు సర్వేశ్వరా॥ 24

—♦ మాయ ♦—

శా॥ దత్తాగ్రుండయి తన్నుదిట్టు సుతునిం ద్రోయంగ లేనట్టి స
ద్ధర్మాదండ్రిని గాంచి మెచ్చుకొరుగాదా బొమ్మలాటకుఁ దయన్
శస్త్రంబిచ్చిన నాటకాని మది మెచ్చం బోక యా బొమ్మనో
నిర్మోహానెద మెచ్చిన ట్లిది గదా నీమాయ సర్వేశ్వరా॥ 25

మ॥ ఖరదుర్వారకరాళదుర్విషమహాకాలాహివక్త్రాంతరాం
తరమం దుండియు నుత్తరక్షణమునం బైనంబడం బోవు దు
ర్మరణంబారయలేక కప్పయు నిజప్రాంతస్థమౌ మక్షికో
త్కరముం గామ్రింగఁ గఁ జూచుచుండు నిదిగాదా మాయ సర్వేశ్వరా॥ 26

మ॥ అణుశబ్దానిలవారిపావకధరాయస్కాంతవిద్యుత్ప్రభా
గుణముల్ కన్గొనినట్టివారిని జనుల్ కొండాడుచుం ద్రోలన
త్ప్రణుతా యీ ప్రకృతిన్ సృజించి గ్రహియింపన్ శక్తినీ వీయ ని
న్నణుమాత్రము నుతింపబోరివియెగాదా మాయ సర్వేశ్వరా॥ 27

మ॥ దహనంబా శవమున్ గనంగఁ దనవిత్తంబంచు సల్లాడెనే।
యహా కష్టంపడి యీతడింతటి ధనంబార్జించెనే క్షానిత
త్సహితుండై చనెనే యటంచును లసద్వైరాగ్యముం గల్గు న
ద్దిహతంబా నిలు చేరినంత నదిగాదే మాయ సర్వేశ్వరా॥ 28

—♦ వై రా గ్య ము ♦—

శా॥ ఎచ్చోనుండి జనించు నీధరణిలో నీదేహమున్ వీడి తా
నెచ్చోకేగును జావృతప్పదుకదా యీజన్మమం దిప్పుడున్
హెచ్చోవారలు వచ్చునట్టి భవమందెవ్వారలో పుట్టి తా
చచ్చుం జచ్చి జనించుఁ గర్మమున నిచ్చల్ దేవ సర్వేశ్వరా॥ 29
శా॥ చాలై షయ్యేదలో పలన్ మెఱయు మేల్ సంపెంగపూబంతులో
సీశా బంగరుగిండ్లయందుఁ గవి వర్ణించున్ నిజంబొచని
చ్చోటన్ మాంసము చీము నెత్తురు కదా జ్యోతిస్వరూపా జ్వల
త్కూటస్థా యిది బాలకాశనపు రిత్తుల్ కావె సర్వేశ్వరా॥ 30
మ॥ పితభార్యాసుతకోటి పూర్వభవమం దేకుక్కలో నక్కలో
యితఁడే పక్షియొ వీడు వారెవరో దేహిశ్రేణి జన్మించుటల్
మృతినిం బొందుట చూచుచుండియును భూమిం జానివానిన్ సలెన్
మృతసంబంధికి నేడ్చు నియ్యదియెగా నీమాయ సర్వేశ్వరా॥ 31
శా॥ ఈశా! పుట్టుటయేమి చచ్చుటదియేమీ శైశవంబందు నే
యాశల్ లేకయు బాలురంగలిసి క్రీడాసక్తుఁడౌనేల స
ర్వేశా క్రీడలు పాసియుం దరయు నేవి మాఱుఁగానేల యే
లా శుక్లాన్వితరక్తమందుఁ గలుగుం బ్రాణంబు సర్వేశ్వరా॥ 32
శా॥ వీర్యంబేమిటి రక్తమేమి టరయన్ వేదాత్మ, రక్తంబుతో
వీర్యంబొందఁగఁ జేయ నేల కడఁగుం బిండజశ్రేణి యీ
యుర్విన్ స్వేదజకోటి వేఱుగతిగా నద్భుతమౌఁ గాదె నీ
కార్యంబుల్ మదినెంచ శక్యమె నమస్కారంబు సర్వేశ్వరా॥ 33
మ॥ సితకీర్తీ! సృజియింపఁ గోరితివి పుంస్త్రీభేదముల్ సేసితీ
గతిఁ బిండాండజకోటి కేకమగు లింగంబుం బ్రసాదించి సం
తతిఁ గల్పింపఁగలేవె సృష్టికయి యెద్దారెనఁ దోఁకలంగ నెం
చితి విమర్శరగము పాలనద్ది పడియెన్ సిరోమ్మహ సర్వేశ్వరా॥ 34

—♦ దయ ♦—

శా॥ నిప్పుల్ గ్రక్కుచు వీచి గాడ్పులు జనానీకంబు వేచున్ మహిం
గప్పున్ ధూళియు నంతగ్రక్కునను మేఘంబుల్ బయల్ నిండిబల్
చప్పుళ్ళుం పిడుగుల్ పడన్ వసుధయుం జల్లంబడన్ వర్షముం
గుప్పుంగాంచి యెవాఁడునిన్దలఁపఁడో గూఢాత్మ సర్వేశ్వరా॥ 35
మ॥ కమనీయుండును హర్షదాయియును రాకారాత్రినాథుండు పూ
ర్ణిమ వెల్గొందఁ బ్రవాహవేగవశమై నీటన్ బయల్పడ్డ పూ
తమహావాహిని సైకతస్థలివలెన్ ధారాధరంబుండు న
భ్రము నప్పుంగని నిన్మదిం దలప కెవ్వాఁడుండు సర్వేశ్వరా॥ 36
మ॥ జలమందుంగల ప్రాణవాయువును నాస్వాదించు శక్తిన్ ఝుషా
వళికిం నత్తకు గుల్ల పక్షితతికిన్ బక్షద్వయంబున్ మృగం
బులకున్ వేగపు పర్వు గేదెలకుఁ గొమ్ముల్ తొండకున్ మేనిరం
గుల మార్పుల్ దయసేసి ప్రోతువు గదే గూఢాత్మ సర్వేశ్వరా॥
మ॥ విహగౌఘంబున కెవ్వఁడొడ్డశనముం బెట్టెన్! ఘనారణ్యభూ
రుహజాలంబున కే కృపాకరుఁడు నీరుం బోసి మంచున్ మహా
మహితుండెవ్వఁడు మేఘసంఘములఁ గ్రమ్మంజేసి కుప్పంజడిన్
మహిసస్యంబులఁ బెంచునట్టి నిను సంప్రార్థింతు సర్వేశ్వరా। 38

—♦ కాలము ♦—

మ॥ జననం బొందుచుఁ జచ్చుచీగతిని నిచ్చల్ జీవులుండున్; ఘనం
బుడగల్ దోచియు గ్రీష్మమందివుగు చెర్వుంబోలె నాయుష్యమా
యనయంబుం గొఱయౌను నిన్నజననంబైనట్టి వాఁడి దినం
బున జన్మించిన వానికగ్రజుఁడు సంపూర్ణుడ! సర్వేశ్వరా॥ 39
మ॥ చలికాలంబును గ్రీష్మమంతటను వర్షాకాలమౌఁ గ్రీష్మమౌం
జలి కాలంబెకదా; యిటుల్ పవలు వెంటన్ రాత్రి యారాత్రికా
వలఁ దోఁడ్తోఁ బవలౌచు నెప్పుడును నబ్రంబౌ గతిన్ మూఁడుపో
కలఁ జెన్నొందెడు కాలచక్రమెపుడాగంజేతు సర్వేశ్వరా॥ 40
మ॥ దివముల్ రాత్రులు మాసముల్ ఋతువులాదిత్యేందుసంచారముల్
భవమున్ మృత్యువు బాల్యయౌవనవయోభావస్థితుల్ క్రీడలున్
నవలాయుందనురక్తియున్ విషయవాంఛల్ కాలమున్ వాగులో
బ్రవహించున్ మొదలుం దుదిం గనక చిత్రంబౌను సర్వేశ్వరా॥ 41

—♦ భూగోళము ♦—

శా॥ భూమధ్యాక్షమునుండి యుత్తరముగాఁ బోవం బవల్ గ్రీష్మమం
దోమెండౌను; జనంజనం బెరుగు, సూర్యుండంతటం గ్రుంకకే
వ్యోమంబందున దిర్గనట్లగపడుం బోవంగ బోవన్ దివం
బౌ మాసంబులు నాఱు నార్నెలలు రేయౌ వింత సర్వేశ్వరా॥ 42

మ॥ అమితాశ్చర్యము దక్షిణధ్రువతలంబం దొక్క దేశంబుతో
సమవిస్తీర్ణము గల్గి యుద్గులు సహస్రంబుల్ దదర్ధంబు మాం
దము నౌన్నత్యము రెండువందలయి యొండన్ నీరుకాకే బృహ
ద్ధిమబంధంబను కేరనుండెడు హిమాద్రిశ్రేణి సర్వేశ్వరా॥ 43

మ॥ అమితంబౌ పృథుశీతలాంబునిధిలో నత్యుష్ణశీతప్రవా
హములంజేసితి భూరిచిత్రముగదా యస్లోగు చాయబ్బురం
పు మహావాహినులొంద సైకతముఖంబుల్ రాలి హెచ్చైన ద్వీ
పము లయ్యెంగద నీమహామహిమ నెవ్వండెన్ను సర్వేశ్వరా॥ 44

—♦ ఖగోళము ♦—

శా॥ భానుం డత్యధికోష్ణవాయునికురుంబజ్వాలితుండౌ బృహ
ద్భానుండందురు, పెక్కురెట్లు ధరకంతెన్ మించు నందందుఁగన్
హీనద్రవ్యములైన మచ్చలు చలత్కృష్ణాకృతిం బొల్చు నా
హా! నీదక్షత యెంతవారికి దురూహ్యంబౌను సర్వేశ్వరా॥ 45

శా॥ చంద్రుం డత్యతిశీతలుండట రజోత్స్నాభృచ్ఛాయం బుండెడిన్
సాంద్రంబౌ హిమమై జలంబమరు, నాశ్చర్యంబగున్; గాలితే
దాదాప్రాయువిహీనమౌ యమితశైత్యంబందు నేవైన సూ
క్ష్మాగ్రస్థూలపు జీవులుండునొకొ లోకైకేశ సర్వేశ్వరా॥ 46

మ॥ సితశోణాది సువర్ణచంద్రికలతోఁ జెన్నొందు జైవాతృకుల్
సతముండప్పక సుప్రదక్షిణములన్ సల్పంగ వెల్గొందు స
న్నుత సూర్యుండొక చిన్నచుక్క; మఱి యెంతో దీనినిన్ మించు భా
యుత నక్షత్రము లెన్నియున్నవొకదా యోంకార సర్వేశ్వరా॥ 47

మ॥ తనకుం జుట్టు ప్రదక్షిణించు గ్రహసంతానంబు, నాగాములం
దునఁ గొన్నింటినిఁ జుట్టు చంద్రులనుఁ దోడ్తో లాగుకొంచున్ వడిం
దనవెంటంగొనిపోవుచుత్తరముగాఁ దా గొప్ప వేగంబుతో
నినుఁడుం బోవుచునున్నవాఁడఁట యహో, యేమిద్ది సర్వేశ్వరా॥ 48

మ॥ వలయంబౌగతి భూధ్రువంబు తిరుగున్ భావింప సద్భావనే
యిలయున్ చక్రము తిర్గఁగా నిరుసుఁగా నెంతేనిఁ జూపట్టు స
ద్విలసత్తారక యైన యీధ్రువము ధాత్రింజూపఁగాఁ బట్టు నే
డులు దామిర్వది యాఱువేలిదియె బిట్టున్ వింత సర్వేశ్వరా॥ 49

మ॥ గ్రహసూర్యోడుశశీల లొండొకటి నాకర్షించుకొంచుంటచే
విహమంమం బడకుండు బుక్షగణముల్ లెక్కింప భూమిన్ మహా
మహులెవ్వారలు చాలవారు కలరే మెల్లర్బుదాతీతమై
బహుదూరంబునఁ గొన్ని యున్నవఁట యబ్రంబౌను సర్వేశ్వరా॥ 50

మ॥ భువనంద్వ్య గతి సండయూపముఁగ నెప్పుం దప్పకుండన్ స్ఫుర
ద్బ్రధశక్తిక్షితి ధారుణీజగురుమందుల్ పూతమార్తాండు ని
ర్విధి నెల్లప్డు ప్రదక్షిణంచుగద యీ వేష్టించు టెలో కదా
విధుఁ డీభూమిని జుట్టుటెందుకొకదా విశ్వాత్మ సర్వేశ్వరా॥ 51

మ॥ భువిభౌమ్యాంగిరసార్కసంభవుల నెప్డుం జందురుల్ చుట్టుటల్
గవిపుత్రుం గురు భూజుఁ బెక్కువిధ నక్షజ్యోత్స్నలన్ శ్రీసనే
కవిధుల్ చుట్టుట కొన్ని పూర్వగతి గాగన్ సప్పటల్ వెండి కొ
న్ని విధుల్ పశ్చిమగాము లౌట వెంగపున్ సిశక్తి సర్వేశ్వరా 52

మ॥ ఘృణి భావింపఁగ నూటయొన్బది యగు నాక్వల్ మైళ్లదూరంబునన్
క్షణకాలంబున కేగు నాజవముతో సార్లన్ బయల్తేరి ధా
రుణికిన్ ముప్పది హాయనంబులకుఁ జేరున్ దీనికంటెన్ లస
త్ప్రభుతా, దవ్వున నెన్ని యున్నవొకదా తత్వజ్ఞ సర్వేశ్వరా॥ 53

మ॥ సదయా, భూమి యినేందుమధ్యమున రాఁ జంద్రోపరాగం బగుం
గద, యిట్లే గ్రహరాజి యెప్డు తిరుగంగా నేల, హా, దీనికిన్
మొదలై స్థిటి యన తత్కాలమున మాస్పుల్ గల్గనే యెన్నఁడుం
జదలం దీ గ్రహచార మెల్ల యెప్డుఁ డంతంబొందు సర్వేశ్వరా॥ 54

మ॥ క్షమకంటెం బరిమాణమం దధిక లక్షల్ రెట్లు మార్తాండు గో
ళము వ్యాపించును దత్సహస్రకరగోళంబున్ ఘనాగస్త్య గో
ళము దానల్బదియేడు వేల తడవల్ వ్యాప్తిన్ విశేషించు; నీ
భమునన్ మించెడు చుక్కలెన్ని కలవో బ్రహ్మణ్య సర్వేశ్వరా॥ 55

శా॥ గ్రహమండలాకృతిఁ దిర్గుచుండుచును దూరంబైనా యప్పట్టునన్
మిహిరాకర్షణ శక్తి తగ్గు కతనన్ మెల్లం జనున్; హేతువా
గ్రహవక్రింబునకట్టి భేదగతులున్ శీఘ్రచారముం గాని యీ
గ్రహచారంబున కీవె మూలము నమస్కారంబు సర్వేశ్వరా॥ 56

శా॥ జీవుల్ జీవనమాచరింప నగునా శీతోష్ణమున్ నీరముల్
భూవాతంబులు భూజునందు కలవా భౌమ్యగ్రహంబందుఁ దో
డ్తో వారై మహిఁయిర్వదేడు తులముల్ తూగున్ దశం బచ్చటన్
నీవాకర్షణ భేదముంచితి జగన్నిర్మాణ సర్వేశ్వరా॥ 57

మ॥ చలికాలంబగు దక్షిణార్థమున వేసంగై యుదీచ్యర్ధ భూ
ములు వెల్గొందగ క్షోణియిర్వది కదిన్ మూడక్షరేఖాంశముల్
కలువై వంగుటె దీనికారణమ మైనం దగ్గతిన్ వంగఁగా
విలసత్ప్రజ్ఞుఁడ వివెకారణము కావే దేవ సర్వేశ్వరా॥ 58

మ॥ వసుధాకర్షణవాయుపీడనములున్ వహ్న్యుష్ణతేజంబులున్
వసువాదుందెడు సప్తవర్ణములు భాస్వద్విద్యుదాదుల్ సము
ల్లసితార్ధద్రవముఖ్యరూపము లనల్పద్రవ్యసూత్రాంశువుల్
రసముల్ నీవె చరాచరప్రకృతి సర్వంబీవె సర్వేశ్వరా॥ 59

మ॥ అనిలోద్యద్గతి కీవెమూలమనఁగా నజ్ఞుండుంగాదు కాం
కను వస్త్వౌఘము పొడ్గగన్ దినకరాఖండాగ్ని భూవాయు వె
చ్చను దానం జలనంబు గల్గెడినటంచుం గొందఱుం దుష్టమా
గోనముంగల్గుట కీవె హేతువుగదా గూఢాత్మ సర్వేశ్వరా॥ 60

— ♦ నిరసనము ♦ —

శా॥ కానన్ నేరడు నిన్ను రోగముఖదుఃఖవ్రాతముం బొంద, న
జ్ఞానుం డైహిక కారణంబులనుచున్ భావించునే కాని తో
డ్తోనే పూర్వభవాఘపున్ ఫలమె కష్టుండౌత డెంచడు తన్
జ్ఞానం బెందులకీయ విద్ది తగునా తత్వజ్ఞ సర్వేశ్వరా॥ 61

శా॥ పాపంబున్ సలుపంగఁ బోవుతఱి నప్పాపంపు కార్యంబుచే
నాపాదించెడు హీనజన్మముఖ కష్టాదుల్ తదాచారికిం
దోపం జేయవు సర్వకారణుఁడ వాదోషంబు చేయించి నీ
వాపై వానిని కష్టపెట్టుటలు న్యాయంబౌనె సర్వేశ్వరా॥ 62

శా॥ దేవా దేహము నొక్క యంత్రము వలెన్ దీపింపగాఁ జేసి నా
పీవా క్వాదక రేక్షణాదులను నష్టే యింద్రియంబైనఁ దా
జేవం బాసిన యంత మూలఁబడు వాసిన్ దేహయంత్రంబులో
జీవంబే గతి బోసినాఁడవు మహాచిత్రంబు సర్వేశ్వరా॥ 77

మ॥ సగుణుండందురు నిర్గుణుండనెదరీశా నిన్ను కే పట్టునన్
సగుణుం డెట్టుల నిర్గుణుండగును? నాశంబొంద కెల్లప్పుడున్
సగుణార్థం బెటులుండ నేర్చు? గుణహీనంబైనచో నెట్టులీ
జగముల్ పుట్టు మనున్ నశించును మహాశ్చర్యంబు సర్వేశ్వరా॥ 78

శా॥ దాసోహంబని యెంచునన్న తరువాతంగాని యెట్టైన భా
యా సౌఖ్యంబు నరుం డెఱుంగఁడు గదా యద్దాననే హాయితో
గాసిం గూడ సృజించి నావమరులం గల్పింప వెన్వెంట రా
కాసుల్ కల్పితులైరి సృష్టి సలుపంగా నేల సర్వేశ్వరా॥ 79

మ॥ నదిలోనన్ లహరీవశంబునను నానాపల్లవల్ పూరి వృ
క్షదళవ్రాతము దాఁటుచున్ విడుచుచుం గలియించు; వేగంబుచే
తెవరం జేరెడు సంతకాలము జనుల్; దక్కిన దప్పుల్ పర
వ్రిదా నిన్నుం గను నంతకాలము నాఁగాంచుటెందు సర్వేశ్వరా॥ 80

మ॥ ఒక బంగారము లోహకారకుఁడు నేకంబైన సొమ్ముల్ నామ
రూపకభేదంబులు కల్గ సొమ్ములను సల్పన్ మరియు బంగారమే దా
త్మీయమే యగున్ యటులె నోముని గణాత్మారాము తత్ త్వ నే
సకలంబున్ భవదాత్మకంబగును చిత్సత్తా సర్వేశ్వరా॥ 81

మ॥ మృగసందోహమెదన్ నిజాత్మజులనే ప్రేమించు దాంపత్యమే
ఖగముల్ కోరును కాని మానిసి కసంఖ్యాకేచ్ఛలందున్ ఘనం
బుగఁ దాపత్రయముం దనుం దలనా పుత్రాదుల్ కంటెఁ జా
లగఁ గోరున్ ధన మిట్టి సృష్టి యనఁ జేలా నీకు సర్వేశ్వరా॥ 82

—♦ నిరాకారవర్ణన ♦—

మ॥ ఇనచంద్రాదివని తారకల్ సకల మీవే కావె; నీమాయచేఁ
దనవాతాంబరు లెంచుటల్ సహజమా; దానన్ నిరాకార నిన్
మానుజాకారముగా నరుండు దలఁచున్ సర్వాత్మ నిన్నెన్నుచో
శునకాకారముగా నినున్ శునక మెంచుంగాదె సర్వేశ్వరా॥ 83

శా॥ నీకున్ భార్యయు బిడ్డలుంగలరె యోనిర్మోహ నీవుంగృపా
లోకంబిచ్చుచు నాశ్రితావళికి మేలుంజేసి తచ్ఛాత్రివా
నీకంబున్ హరియింతువంట మదిలో నీనిర్గుణంబెన్న లో
కైకా యాశ్రితపక్షపాతమతి వెట్లా దయ్య సర్వేశ్వరా॥ 84

శా॥ ప్రాంచద్భాతినిఁగోరికల్ సఫలమైనంతం బ్రపంచంబునన్
లంచంబిచ్చెదనందు పక్వఫలముల్ కైంకర్యముల్ మూఢులై;
కొంచంబైనను నిరు కర్మగతిఁ గోర్కుల్ వ్యర్థమౌనన్ నిజం
బెంచన్ నీదగు చేతకై ప్రతిఫలం బిచ్చింతె సర్వేశ్వరా॥ 85

మ॥ గానముల్ లేవు నిరాకారశూన్యుఁడవు నీకున్ లోకపుంజంబుతోఁ
బనియేమీ, యసలీప్రపంచము సృజింపం గోర్కె యేలా జనిం
చెను, నిశ్చలచిత్తకంధి యెటులెంతె గాలిలేకే కలం
గెను వాంఛోరుతరంగ మెక్కతనఁ గల్గెన్ దేవ సర్వేశ్వరా॥ 86

శా॥ రసాహీనములౌచు నోడి సుజనవ్రాతం బిలంగూలుటల్
శిక్షల్ పొందక విఘ్నముంగనక సుశ్రీ గూడి దుష్టోత్కరం
బక్షీణంబుగ వృద్ధిఁ గాంట గన జోక్యంబేమి లేకుండ నే
సాక్షీభూతుఁడ వంచు నెంచెద మదిన్ సర్వాత్మ సర్వేశ్వరా॥ 87

మ॥ గానముల్ పూజ్యము నిర్వికారుఁడవు కోర్కుల్ లేవు రూపంబు లే
దను రాగాహితధర్మకర్మరహితావ్యక్తుండ వౌదేమి లే
దనఁగా శూన్యుఁడ వీవు లేవనియెగా యట్లైన యీసృష్టి యె
వ్వనిచేఁ గాక తనంతఁ దా నెటులఁ బోవాజాలు సర్వేశ్వరా॥ 88

శా॥ ఏరంగున్ వహియించు నూర్ధ్వవసదం బేవర్ణమున్ లేని నీ
రారంగుం బ్రతిబింబితచ్ఛలనమైనందుంగదా యట్టులే
యేరూపంబున నాత్మనిన్ దలఁతురో యేరూపమున్ లేని నీ
వారూపంబునఁ దోఁచు చుందు వఘపుణ్యాభావ సర్వేశ్వరా॥ 89

శా॥ భక్షింపంబడు నెల్క యామెలుకనున్ భక్షించు మార్జాలమున్
శిక్షింపంబడు కూళ యాకుమతినిన్ శిక్షించు భూపాలుఁడున్
రక్షింపంబడు పాపఁ డాశిశువునున్ రక్షించు వారీవె యీ
యక్షీణాగణితాఖిలాకృతుల్ నీ వౌదయ్య సర్వేశ్వరా॥ 90

మ॥ తమముం బాపెడు దీపముల్ విడక క్రిందన్ నీడయున్నట్టులం
దమముం బాపెడు జ్యోతివైన నిడ చెన్నొందున్ గదా నిన్నె యే పం
కముం దాఁ గున్నారపుర్వనంటనిగతిం దన్నాయ నిన్నంట దా
గమముల్ నిన్ను నుతింప నేరవని నే నల్పుండ సర్వేశ్వరా॥ 91

శా॥ కర్మంబంటమి జన్మమొందవు నిరాకారుండ వాగ్యాదనై
ధర్మాధర్మములేక స్త్రీపురుష నేరంబేమి లేకుండ దే
శర్మంబీయవు దుఃఖమీయవు నిజాసక్తంబులా లేవు, నీ
వర్ణింపం బెంచఁగ నాకసాధ్యమె, మహాత్మా దేవ సర్వేశ్వరా॥ 92

మ॥ ఒకఁడే సూత్రము పెక్కుపూసలను మాల్యంబులం దీర్చము
త్యకదంబాబుల నెక్కుటెక్కఁ దత్తాన్యమ్యంబునా లెక్కు సూ
పకమై యిల్లు చరాచరాత్మకము సర్వంబున్ నీవ్యాగు నే
యకలంకా పరమాత్మ నీకయ ... సర్వేశ్వరా॥ 93

— ♦ నిరాకార ప్రార్థన ♦ —

శా॥ నినే సృష్టి [illegible] నిపె [illegible]
[illegible]
[illegible]
[illegible] సర్వేశ్వరా॥ 94

శా॥ [illegible]
[illegible]
[illegible] దేవ [illegible]
[illegible] సర్వేశ్వరా॥ 95

శా॥ [illegible] నే [illegible]
[illegible] నేని [illegible]
[illegible] నన్ను ని
మార్యాదన్ గతపాపుఁగా [illegible] సర్వేశ్వరా॥ 96

మ॥ ఎవనిన్ ముక్తజనావలియును దామిచ్ఛింపకే కొల్తురో
యెవఁ డత్యుగ్ర చిత్కాములనుఁ దానే పూర్ణ వసింతిస్పనో
యెవఁ డయ్యగ్నిగణంబు తారలకుఁ దానిచ్చెన్ దయా దీప్త మం
త్యవిహీనుం డనఁ బట్టినిన్ గొల్తు సంతతంబు సర్వేశ్వరా॥ 97

మ॥ భువివాతాగ్ని జలాభ్ర కాంతులు గ్రహంబుల్ దిక్కులుం గాలమున్
రవి చంద్రుండు చరాచరంబులును సర్వంబున్ లయంబొందఁగా
నెవియున్ లేని మహాంధకార మయమం దేకంబుగా నొంటిమై
యెవఁ డుండుం బరమాత్ముఁ డట్టి విభుని న్నేఁ గొల్తు సర్వేశ్వరా॥ 98

మ॥ ఇలయుం గాలము వర్షసస్యములు తా మెవ్వానికిన్ లీలలో
కలరూపుల్ గ్రహియింపరాక యెవఁడగ్రాహ్యుండౌ యెవ్వనిసన్
దలఁచన్ జ్ఞానము భక్తి ముక్తియుల సత్తత్వంబు వైరాగ్యముం
గలుగుం దద్విమలాత్ము శాశ్వతుఁ గడుం గొల్తు సర్వేశ్వరా॥99

మ॥ పరమాత్ముం గుణహీను నచ్యుతుఁ బరబ్రహ్మంబు సంసారసం
హరు నవ్యక్తు విచిత్రచారు నిజ మాయామాత్ర విశ్వస్థిరా
స్థిరు నిర్వాణవిభున్ సనాతను మహాదేవున్ మహర్షీశ్వరో
త్కరసంవేద్యు నిరంజనుం దలఁతు చెందంబొందు సర్వేశ్వరా॥ 100

శా॥ శ్రీమచ్ఛాశ్వతమూర్తి వీవుఁ బ్రసచ్చిద్విశ్వ దూరుండ వీ
వే నాయన్ నిఖిలంబు నుండెడు ప్రవీ వే స్థూలసూక్ష్ముండ వీ
వే మూలంబవు బుద్ధి చేతుఁడవు నీ వే సర్వమై యుండెదో
స్వామీ నీ మహిమంబనంతము నమస్కారంబు సర్వేశ్వరా॥ 101

సీ॥ భారతీయుండ శాకంబు వాసిష్ఠసూత్రుండ కౌండిన్యగోత్రజుండ
బంటి తాగ్రేసరమండలమునకు నధ్యక్షుఁడ పెద్దయుండ నాలువేల
నాఁడను ముత్యాల నెల్లూరు జిల్లాల రాజున గొల్లల రాయ తాత
కొండల గుణకుం జలము యయ్య యప్పయ్య నాగలింగ రంగ గ్రజుండ
గీ॥ నలమయకు నతి పిచ్చమ్మ నలనను జని
యించితిని వేంకటప్పయ్య యెనను గురు
నాగమునఁ గ సుబ్రహ్మణ్యనంగి నంద
రియ ద్వితీయుండ లక్ష్మీనారాయణుండ॥ 102

గీ॥ మఱియు భారత గర్భ నామక కథవ్రాసి
నట్టి మూడవదియౌట నమరపురికి
నరిగి నట్టి మజ్జనకున కంకితముగ
వ్రాసినాఁడ నీ సర్వేశ్వర శతకంబు॥ 103

సంపూర్ణము